ముఖ్యమంత్రి పర్యటనలో
అధికారులు శ్రద్ధగా పని చేయాలి

అధికారులతో సమీక్షించిన కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: అక్టోబర్ 1వ తేదీన దత్తి గ్రామం లో పింఛన్ పంపిణీ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వస్తున్న నేపథ్యం లో అధికారులంతా వారికి కేటాయించిన విధులను శ్రద్ధ తో, ఎటువంటి లోపాలు తలెత్తకుండా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. క్షేత్ర స్థాయి పరిశీలన అనంతరం ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. పింఛన్ల పంపిణీ, పింఛనర్లతో ముఖాముఖి, ప్రజా వేదిక, పార్టీ సమావేశం వంటి కార్యక్రమాలు ఉంటాయని, ప్రజా వేదిక వద్ద దత్తి గ్రామానికి చెందిన ప్రజలే హాజరవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి గారు నాలుగు గృహాల వద్ద కు వెళ్లి నలుగురు కి పింఛన్ పంపిణీ చేస్తారని, ఆ గృహాల వద్ద విద్యుత్ తనిఖీలు నిర్వహించాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. మంచి కండిషన్ లో ఉన్న అంబులెన్సు లను ఏర్పాటు చేయాలని, అత్యవసరమగు మందుల తో పాటు ప్యాకెట్ల నిప్పులు, ఆక్సిజన్, ఓ పాజిటివ్ రక్తం, అత్యవసర మందులతో సిద్ధంగా ఉండాలని డిఎం హెచ్ ఓ కు సూచించారు. తాగు నీటి సరఫరా ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేయాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులను, ఆహారం ఏర్పాటు చేయాలని పౌర సరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ కు ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రతి చోటా హై స్పీడ్ ఇంటర్నెట్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్.ఐ.సి ఆదేశించారు. బందోబస్తు, సెక్యూరిటీ, రోప్ పార్టీ, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పోలీస్ వారు జాగ్రత్తగా చూసుకో వాలని తెలిపారు. వన్ పాయింట్ కాంటాక్ట్ పర్సన్ గా సి.పి.ఓ బాలాజీ వ్యవహరిస్తారని, ముఖ్యమంత్రి గారికి అవసరమగు జిల్లా కు సంబంధించిన నోట్స్ ను సిద్ధం చేయడమే కాకుండా జిల్లా కలెక్టర్ వారికీ ఎప్పటికప్పుడు అడిగిన సమాచారాన్ని అందజేయాలని సి.పి.ఓ బాలాజీ కి ఆదేశించారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, వేదికల ఇంచార్జ్ అధికారులు, ముఖ్యమంత్రి పర్యటన లో డ్యూటీ వేసిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటనా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-దత్తిరాజేరు: అక్టోబర్ 1 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ముందుగా హెలిపాడ్ స్థలాన్ని, మ్యాప్ లను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్, ఇతర అధికారులతో చర్చించి, పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. యుద్ధ ప్రాతిపదికన చెత్తను తొలగించాలని, కాలువను శుభ్రం చేయాలని, రోడ్లను మరమ్మతు చేయాలని, ప్రజలున్న గోతులను పూడ్చివేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ముఖ్యమంత్రి పంపిణీ చేయనుండటంతో, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి వారి పేర్లను ఖరారు చేశారు. బహిరంగ సభ నిర్వహించే ప్రదేశాన్ని కలెక్టర్ సందర్శించారు. స్టేజ్ ఏర్పాట్లపై చర్చించారు. వర్షాలు పడినా ఇబ్బంది రాకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమీపంలో ఉన్న జెడ్పీ పాఠశాలలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, అన్ని శాఖలు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కవిత, ఆర్ అండ్ బి ఎస్ఈ కాంతిమతి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డీఈఓ మాణిక్యాలనాయుడు, ఐసిడిఎస్ పిడి విమలారాణి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ప్రమీలా గాంధీ, ఆర్డీవో రామ్మోహన్, తహసీల్దార్ విజయభాస్కర్, ఆయా శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ఘనంగా జరగాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: విజయ నగరం ఉత్సవాలను 11 వేడుకల్లో నిర్వహి స్తున్నామని, ప్రతి వేదిక వద్ద ఘనంగా జరపాలని వేదికల ఇంచార్జ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం ఉత్సవ వేదికల ఇన్చార్జ్ అధికారులతో ఏర్పాట్ల పై వేడుక వారీగా సమీక్షించారు. ఉత్సవాల పనిపై దృష్టిపెట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని తెలిపారు. భద్రతాపరమైన లోపాలు లేకుండా చూడాలన్నారు. ఉత్సవాల నిర్వహణలో వేదికల ఇంచార్జ్ లదే బాధ్యత వహించాలన్నారు. ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏదైనా సమస్య ఉంటే వెంటనే జే.సి దృష్టి లో పెట్టి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ లు, వేదికల ఇంచార్జ్ అధికారులు, ముఖ్యమంత్రి పర్యటనలో డ్యూటీ వేసిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికులకు తెల్లరేషన్ కార్డు స్థానంలో డిఫెన్స్ వెటరన్ కార్డు ఇవ్వాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: మాజీ సైనిక సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం గౌరవ అధ్యక్షులు మరడాన మీనాయుడు అధ్యక్షతలో బొబ్బిలి పాత కోటలో గల సంఘము కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించబడినది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాజీ సైనికుల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. మాజీ సైనికుడు ఎవరూ పెన్షన్ అందుకుంటున్న కారణంగా ప్రభుత్వం నుండి ఎటువంటి సంక్షేమ పథకాలు లభించడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులను మాజీ సైనికులను ఒకేలా చూడడం సరికాదని, మాజీ సైనికుల కోసం ప్రత్యేక డిఫెన్స్ వెటరన్ కార్డును తెల్లరేషన్ కార్డు స్థానంలో ఇవ్వాలని, ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. దీనికి ఆయన స్పందించి, జిల్లా సైనిక అధికారితో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై గోవింద నాయుడు, జాయింట్ కార్యదర్శి ఎస్ ఆర్ మోహన్ రావు, కోశాధికారి పీవీఎస్ శర్మ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాలు సంక్షేమంపై కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు
ఎస్సీ ఉద్యమ నేత ఉదయ భాస్కర

విశాలాంధ్ర-అశ్వారావుపేట: షెడ్యూల్ కులాల సంక్షేమంపై కూటమి ప్రభుత్వము నిర్లక్ష్యం తగదని ఎస్సీ ఉద్యమ నేత ఆకెన ఉదయభాస్కర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్విన్ పేట సీతారాంపురం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాలు జరిగిన సందర్భంగా ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ రుణాలు, భూమి కొనుగోలు పథకం, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ, విదేశీ విద్య పథకం కులాంతర ప్రోత్సాహకం ఇలా 28 వెరకాల పథకాలు ఎన్నికల హామీ ఇచ్చి చంద్రబాబు ప్రభుత్వం మరిచిందని ఉదయభాస్కర్ విమర్శించారు. పాలకులు ఎవరైనా ప్రభుత్వాలు ఏవైనా దళితులు నిర్లక్ష్యం అని ఉదయ భాస్కర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుర్రపు శ్రీను, తరువట్టి సూరిబాబు, కాట్రాపు, బోనెల ఈశ్వరరావు, మొయి వెంకటరమణ, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఘనంగా దీపారాధన

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలోని దల్లిపేట పంచాయతీ బొల్లింకలపాలెం విమానాశ్రయ నిర్వాసిత కాలనీలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల భాగంగా కనకదుర్గమ్మ మండపం వద్ద భవానీలు ఆధ్వర్యంలో ప్రత్యేక దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా 1001 దీపాలతో దీపారాధన జరపడం విశేషం. ఆదివారం రోజు సందర్భంగా అమ్మవారిని లలిత త్రిపుర సుందరి అవతారంలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

హాఫ్ శారీ ఫంక్షన్ లో మాజీ ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పెద కృష్ణ రాజపురం గ్రామంలో ఆదివారం వైసిపి కార్యకర్తకు చెందిన కుమార్తె హాఫ్ శారీ ఫంక్షన్ కు శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మమ్ములూరి జగన్నాధం, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, ఎస్.కోట జెడ్పీటీసీ మమ్ములూరి వెంకటలక్ష్మి, సర్పంచులు ముళింతి గంగరాజు, ఎంపీటీసీ అకుల సత్యనారాయణ, జేసీఎస్ ఇంచార్జ్ బోజంకి శ్రీను, దుల్ల మహేష్, మమ్ములూరి వెంకటరావు, ఉగ్గిన శ్రీనివాసరావు, వేలంకట్ల జ్యోతి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

గురజాడ జాషువా 130వ జయంతి

విశాలాంధ్ర-గజపతినగరం: విజయనగరం బిజెపి కార్యాలయంలో గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా ఆదివారం గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు ఎం భాస్కర్ రావు ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది. అనంతరం గజపతినగరం మండలంలోని మధుపాడ గ్రామంలో కడగల సురేష్ రాష్ట్ర నాయకులు పూడి తిరుపతిరావు మరియు జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ సమక్షంలో పార్టీలో చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి దేవుడు బాబు, కే తేజ, గౌరీ తదితరులు పాల్గొన్నారు

భయమెరుగని భారతీయుడు సర్దార్ భగత్‌సింగ్

118వ జయంతి కార్యక్రమంలో సిపిఐ నేతలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారతదేశ స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు దాసరి నాగభూషణ్ రావు అమర్ భవన్ నందు సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ అధ్యక్షతన భగత్‌సింగ్ జయంతోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ విజయనగరం జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ చరిత్ర అద్భుతం చైతన్య పూరితం. నిరాశ నిస్పృహలో కూరుకుపోయిన వారు సింగ్ చరిత్ర చదివితేచాలు చటుక్కున లేస్తారు. విప్లవోద్యమ కారుడు షహీద్ భగత్ సింగ్. హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపక సభ్యులలో ఆయన ఒకరు. ఇప్పటి పాకిస్థాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామంలో కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించారు. బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో ఆతను జన్మించారు. ఇతను ఆ మహనీయుడి జయంతి సందర్భంగా... ఆయన మన భరతమాతకు చేసిన సేవను, త్యాగాన్ని గుర్తుచేసుకుందాం అన్నారు. నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ భగత్‌సింగ్ జ్వలించే నిప్పు కణిక. బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలిట సింహస్వప్నం. అసమానతలపై ఎగసిపడ్డ విప్లవ పతాకం అనాడు ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినదిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలపై భగత్ సింగ్ ప్రభుత్వాలు చేసిన తిరుగుబాటు యువత దేశాన్ని ఆకర్షించింది. భారతమాత విముక్తి కోసం కేవలం 23 ఏళ్ల వయస్సులోనే నవ్వుతూ ఉరి కొయ్య ను ముద్దాడారు. ప్రస్తుత పాలనపై అసంతృప్తి రోజు రోజుకు పెరుగు తోంది. ఇప్పుడున్న వ్యవస్థను మార్చాలనే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. నిరుద్యోగం, ధరలు, అవినీతి, ఆర్థిక సంక్షోభం వంటి సమస్యలు ఒక వలయంగా ఒక దాని తర్వాత ఒకటి వరుసగా వస్తున్న నేపథ్యంలో దీనికి విరుగుడు గురించి ఆలోచన పెరిగింది. ఇప్పుడున్న పెట్టుబడిదారీ వ్యవస్థ నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోవడం మనుగడ లేదని భావిస్తున్న నేపథ్యంలో పాలకులు తిరోగామి శక్తులను ఆశ్రయిస్తున్నారు. కులం, మతం, రంగు, జాతి, జెండర్, ప్రాంతం, భాషపేరుతో విభజించి తమ వైఫల్యా లను కప్పిపుచ్చుకుంటున్నారు. కానీ ఇది భగత్‌సింగ్ కోరుకున్నది కాదు. భగత్ సింగ్ నిజమైన వారసులుగా సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం అని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు అప్పలరాజు, పొందూరు అప్పలరాజు, ఏ.రాములు, ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వి.గౌరీశంకర్, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

మీడియాపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే భర్త !
- సభ్యత మరచిన లోకం ప్రసాద్
- భర్త తరపున క్షమాపణలు కోరిన ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నియో జక వర్గం నన్ను ఎవరు ఏం చేయలేరు... నేను చెప్పిందే వేదం... అంటూ అగ్రహా వేశంతో విలేకరులపై విరుచు కుపడ్డారు. నెల్లిమర్ల నియోజక వర్గం ఎమ్మెల్యే లోకం మాధవి భర్త లోకం ప్రసాద్. ఆదివారం భోగాపురంలోని జనసేన పార్టీ ఆఫీసులో ఎమ్మెల్యే మాధవి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలపై వివరణ ఇస్తున్న సమయంలో, వెనుకనుంచి అకస్మాత్తుగా ఎమ్మెల్యే భర్త లోకం ప్రసాద్ వచ్చి, విలేకరులను ఉద్దేశిస్తూ అనుచిత పదజాలం ఉపయోగించారు. ఎమ్మెల్యే భర్తగా నాకూ అధికారాలు లేవా?" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కడున్న వారిని విస్మయానికి గురిచేశాయి. ఏదైనా మీడియా కథనం తప్పుడు అయితే చట్టపరంగా పోరాడే అవకాశముండగా, సాక్షాలు చూపే అవకాశం ఉండగా, విలేకరులపై దుర్భాషలాడడం అందరినీ కలచి వేసింది. కొద్దిరోజుల క్రితం 43 లక్షల టాక్స్ ఎగ్గొట్టారంటూ వచ్చిన వార్తపై, నిజానిజాలు బయటపెట్టే ఆధారాలు చూపాల్సిన అవసరం ముందగా, ప్రజాముందు ఈ రీతిలో ప్రవర్తించడం ఆయన అజ్ఞానాన్ని బయటపెట్టిందని పలువురు పెద్దలు వ్యాఖ్యానించారు. ఈ ఘటనతో ఇబ్బంది చెందిన ఎమ్మెల్యే లోకం మాధవి, "తప్పుగా మాట్లాడారనుకుంటా అందుకు క్షమించండి" అంటూ విలేకరుల ముందే క్షమాపణలు కోరారు. ఆమె వినయపూర్వకమైన వ్యవహారం వల్ల అక్కడి పరిస్థితి శాంతించింది. ఈ సమావేశంలో నాలుగు మండలాల జనసేన ప్రముఖులు పాల్గొన్నారు.

బదిలీలు సర్వసాధారణం మిమ్స్ యాజమాన్యం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మిమ్స్ నెల్లిమర్లతోపాటు అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లలో బదిలీలు సర్వసాధారణంగా జరుగుతాయని మిమ్స్ యాజమాన్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు నెల్లిమర్లలోని మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(మిమ్స్) హాస్పిటల్ తో పాటు విద్యాసంస్థలు నిర్వహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే న్నారు. పేద ప్రజలకు మరింత అందుబాటులోకి వైద్య సౌకర్యం తీసుకువచ్చి రోగులకు సత్వర వైద్య సేవలను అందించే సంకల్పంతో మిమ్స్ యాజమాన్యం బొబ్బిలి, రామతీర్థం, విజయనగరం, విజయనగరం బ్రైట్ స్కీమ్ తదితర ప్రాంతాల్లో హెల్త్‌సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ వైద్య సేవలు నిర్వహణకు గాను డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, ఇతరులు సుమారు 700 మందికి పైగా సంస్థలో సిబ్బంది పనిచేస్తున్నారని అయితే ఆస్పత్రి, హెల్త్ సెంటర్లు నిర్వహణ గాను డాక్టర్లు, హెల్త్ ఆఫీసర్లు, ఇతర ఉద్యోగులను బదిలీలు నిరంతరము సాగే ప్రక్రియ అన్నారు. ఉద్యోగుల బదిలీ లు అనుకూలంగా విధులు నిర్వహించడం సర్వసాధారణ విషయం అన్నారు. ఈ క్రమంలో బొబ్బిలి హెల్త్ సెంటర్ లో మహిళా రోగులకు వైద్య సేవలు అందించే నిమిత్తం వైద్యులు గల ఆయాను బదిలీ చేసే క్రమంలో విజయ నగరం హెల్త్ సెంటర్ నుండి బొబ్బిలి హెల్త్ క్లినిక్ కు వెల్లన గౌరి పిలియాస్ ఎస్ల గౌరిని బదిలీ చేయడం జరిగిం దన్నారు. ఆమె ఈ బదిలీ ఉత్తర్వులు తీసుకోవడానికి నిరాకరిస్తూ, సహాయ నిరాకరణ చేస్తూ బొబ్బిలిలోని మహిళా రోగులకు సేవలు అందించాలనే విషయాన్ని విస్మరిస్తూ బయట వ్యక్తుల ప్రోద్బలంతో బెదిరింపు చర్యలకు పాల్పడిందన్నారు. అందులో భాగంగా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిం చడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పురుగుల మందు సేవించడానికి ప్రయత్నిస్తూ ఆత్మహత్యకు ప్రయత్నించిందని తెలిసిందని అయితే గతంలో సంస్థకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నడిపిన బయట వ్యక్తులు నిజ నిజాలు తెలుసుకోకుండా ఈ నెపంతో ప్రశాంతంగా నడు స్తున్న మిమ్స్‌లో మళ్లీ యాజమాన్యానికి సిబ్బందికి మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నించడం జరుగు తుందన్నారు. అప్పటి కలెక్టర్ ఉత్తర్వులు ధిక్కరించి గతంలో కరోనా సమయంలో ఉద్యోగులతో బలవంతంగా ధర్నాలు చేయించి వారి ఉద్యోగాలు కూడా కోల్పోవడానికి కారణమైనా వారిని ఉద్యోగులు గుర్తించాలన్నారు. ప్రస్తుతం కూడా ఇట్టివంటి వ్యతిరేక కార్యకలాపాలను బయట వ్యక్తులు ఆసరాగా చేసుకొని మిమ్స్ ఉద్యోగులు ప్రజలు గమనిం చవలసిందిగా కోరుకుంటున్నారు. బి సూర్యనారాయణ అనే డ్రైవర్ మద్దానికి బానిసై అప్పలబాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూడా మిమ్స్ కు ఆపాదించడం వేయడం. బయట వ్యక్తుల దురుద్దేశం అన్నారు. గౌరీ వైద్య సౌకర్యం నిమిత్తం యాజమాన్యం వైద్య ఖర్చులు చెల్లించుటకు వెళ్లిన సిబ్బందిని నదరు వ్యక్తులు సిబ్బంది ని బయటకు పంపించి దరి సంస్థను, సంస్థపై ఆధార పడ్డ ఉద్యోగు లను కాపాడుకునే ప్రయత్నంలో యాజమాన్యం ఇటువంటి దుష్ప్రచారాన్ని అంగీకరించదని ఈ విషయంలో అన్ని రకాల చట్టపరమైన చర్యలు యాజమాన్యం తీసుకుంటుందన్నారు.

ప్రజల పక్షాన ప్రజల కోసమే వైసీపీ
మాజీ ఎమ్మెల్యే బద్దుకొండ

విశాలాంధ్ర-డెంకాడ: ప్రజల పక్షాన ప్రజల కోసమే పెట్టిన పార్టీ వైఎస్సార్సీపి పార్టీ అని ప్రతి పేదవాడికి ప్రతి కార్యకర్తకి అందుబాటులో ఉంటుందని నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బద్దుకొండ అప్పలనాయుడు అన్నారు ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ లాంచ్ చేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్యాయం జరిగితే డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని ప్రజల జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే కూటమి ప్రభుత్వ కేసులు పెడుతుం దని కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఇటువంటి అన్యాయాలు జరిగిన డిజిటల్ బుక్ లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు రైతులు యూరియా దొరకటం లేదని అడిగితే కేసు లక్కడి వంచనం రాలేదని అడిగితే కేసులు ఇలా ప్రతి దానిలో కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఈ సమస్య పరిష్కారానికి క్యూఆర్ డిజిటల్ బుక్ ద్వారా వైయస్సార్సీపి పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపారు నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అధికారం ద్వారా గాని కూటమి ప్రభుత్వం ద్వారా గాని అన్యాయం జరిగినచో అనిపిస్తే ఈ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ లో దానికి సంబంధించిన ఫిర్యాదును ఉంచవచ్చు అని ప్రతి ఒక్క కార్యకర్త అన్యాయం జరిగితే ఇది మీకు ఉపయోగపడుతుందని తెలిపారు. పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 24వ పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రంలో అన్యాయానికి గురైనా కార్యకర్తలకు అండగా నిలవటానికి డిజిటల్ బుక్ లాంచ్ చేయటం జరిగింది నేడు నెల్లిమర్ల నియోజకవర్గం స్థాయి కార్యక్రమాన్ని డెంకాడ మండలంలో చిన తాడివాడ గ్రామంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను లాంచ్ చేసిన నెల్లిమర్ల నియోజకవర్గం సమస్యల కర్త బద్దుకొండ అప్పలనాయుడు కార్యక్రమంలో పాల్గొన్న పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, భోగాపురం మండల పార్టీ ప్రెసిడెంట్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి డెంకాడ మండల పార్టీ ప్రెసిడెంట్ పిన్నింటి తమ్మినాయుడు, పూసపాటిరేగ మండల ఎంపిపి ప్రతినిధి మహంతి శ్రీనివాస్ రావు, వైస్ ఎంపిపిలు చంటిరాజు, పతివాడ సత్యనారాయణ, నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దుకొండ ప్రదీప్ నాయుడు జిల్లా పార్టీ కార్యదర్శి సభ్యులు లెంక లక్ష్మణరావు బుగత రమణ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సుందర హరీష్ అంగన్వాడీ అధ్యక్షులు పతివాడ కృష్ణ వేణి సర్పంచుల కోరాడ కోటి నాయుడు కోరాడ కనకరాజు డెంకాడ ఉపసర్పంచ్ పొంబ్రంకి ఆదినారాయణ ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ లో
ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయాలని చెప్పారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోను చెక్ చేసుకోవచ్చన్నారు. నోటీసులు, ఎండార్స్‌మెంట్ ను వాట్సప్ లో అందజేస్తున్నామని, ఎండార్స్‌మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత దరఖాస్తుదారులకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100నంబరుకు కాల్ చేయవచ్చు న్నారు. అర్జీదారులు వారి అర్జీలు సమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బొబ్బిలి: మధుర శ్రీనాథ, పద్మభూషణ్, మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి ఉత్సవ వేడుకలు అంబేద్కర్ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో పట్టణం గస్ట్ హౌస్ కాలనీలో ఆదివారం సాహిత్య సభ, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పట్టణ సి.ఐ. కె.సతీష్ కుమార్ పాల్గొని ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరికొన్ని సంస్థలకు ప్రేరణ కలిగిస్తాయని సి.ఐ. సతీష్ కుమార్ ప్రశంసించారు. మహారాజా వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన పలు విభాగాల వైద్య అధికారులు, నిపుణులు, రోగులను పరీక్షించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సలు, ప్రత్యేక అవసరం గలవారికి మిమ్స్‌లో మెరుగైనది వైద్యం అందించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన 30 మందికి మెరుగైన వైద్య సేవలు అవసరమని గుర్తించారు. అంబేద్కర్ సాహిత్య పీఠం అధ్యక్ష కార్యదర్శులు సోరు సాంబయ్య, బొద్దాన అప్పారావులతో పాటు తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాస రావు, సుంకరి సాయి రమేష్, స్థానిక కౌన్సిలర్ సత్యాలు తెంటు పార్వతి, మదర్ థెరిసా ట్రస్ట్ అధ్యక్షులు కైప కూపర్, ఆదినారాయణ, మిరియాల సురేష్ కుమార్, మరడ లక్ష్మణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వంద రోజులు దాటిన
జిందాల్ నిర్వాసితుల నిరసన

-గొండ గద్దమ్మకి సన్మానం - రేపటినుండి నిరాహార దీక్షలకు పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని జిందాల్ నిర్వాసితుల నిరసన దాటింది. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ వంద రోజులు కాదు మా భూమి మాకు తిరిగి అప్పగించే అంతవరకు ఎన్నిరోజులైనా పోరాటం చేస్తామని, అప్పగించవలసిన జిందాల్ నిర్వాసితులు ప్రయత్నిస్తామని ఈ నిరసనకు స్థానిక సంస్థల ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు , ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ లు మద్దతుగా నిలిచి మాట్లాడారు. జిందాల్ నిర్వాసితులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి చివరి వరకు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఇటు ప్రభుత్వం, అటు అధికారులు పోలీసులు మెడతున్న నిర్బంధాన్ని ఎదుర్కొని 100 రోజుల పాటు నిరవధిక నిర్వాసితుల పోరాటం ప్రజల మద్దతు పొందిందన్నారు. తమ న్యాయమైన డిమాండ్ కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద, అందోళన నిర్వహించడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎమ్మెల్యే రఘురాజు మాట్లాడటం ఆటు ప్రభుత్వా నికి, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకి సమస్య తీవ్రత అర్థమయిందన్నారు. నిర్వాసితుల న్యాయమైన డిమాండ్లు, సాధించేవరకు వివిధ రూపాల్లో నిరసన చేపడుతామని ఉండాలని తెలిపారు. పోలీసు నిర్బంధాన్ని తట్టుకొని మొదటి రోజు నుంచి నేటి వరకు తన వద్ద ఉన్న నాలుగు ఎకరాల భూమిని కోల్పోయి 100 సంవత్సరాలు వయస్సు గల గొండ గద్దమ్మకి ఎమ్మెల్యే రఘురాజు చే సన్మానం జరిగింది. రేపటి నుంచి గ్రామాల వారీగా నిరాహార దీక్ష లు చేపట్టాలని నిర్వాసితులందరూ ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - చీపురుపల్లి : చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకించి 2002-2003 విద్యా సంవత్సరంలో టెన్త్ క్లాస్ చదువుకున్న పూర్వ విద్యార్థులంతా సమావేశమై ఆ కాలంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు ..!

అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ప్రారంభం
జగన్ ను విమర్శించడం మాని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించండి
జెడ్పీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని, అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ప్రారంభిస్తున్నామని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు మాని రాష్ట్ర అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. ఆదివారం ధర్మపురి వద్ద ఉన్న ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని అడుగుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కార్యకర్తలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. కార్యకర్తలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. రానున్న కాలంలో కార్యకర్తలకు పెద్దపేట వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్న విషయం స్వయంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలో తప్ప చంద్రబాబుల కక్ష సాధింపు రాజకీయాలు చేయకూడదన్నారు. కార్యకర్తలకు అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త డిజిటల్ బుక్ లో మీకు జరిగిన అన్యాయాన్ని రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. వైసీపీ కార్యకర్తలను వేధిస్తే ఎక్కడ దాగున్న వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈరోజు ఎన్నికల జరిపిన సరే కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అధికారం లోకి వస్తుందన్నారు. ఎవరికి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్ లో నమోదు చేసుకున్నట్లయితే రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల మాట విని ముందుకు వెళ్తే భవిష్యత్తులో ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబడతామన్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండేటప్పుడు ఇటువంటి కక్ష సాధింపు రాజకీయాలు ఎప్పుడూ చేయలేదన్నారు. ప్రస్తుతం ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి తప్పు చేశామనిఆలోచనలో ఉన్నారన్నారు. రైతులకు యూరియా దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు 1500 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారం చేపట్టారన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ శాసనసభలో ఏం మాట్లాడుతున్నారో తెలియని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పై విమర్శించడం కంటే రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం డిజిటల్ బుక్ సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరి సహస్ర, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు

మండే అగ్ని గోళం.. జ్వలించే నిప్పుకణిక భగత్ సింగ్
ఘనంగా భగత్‌సింగ్ జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రెపరెపలాడే విప్లవ పతాక భగత్ సింగ్ అని, దేశం కోసం ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తి ప్రదాత అని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురు ప్రసాద్, డాక్టర్ జక్కు రామకృష్ణ పేర్కొన్నారు. మండే అగ్ని గోళం.. జ్వలించే నిప్పుకణికగా పేర్గాంచిన భగత్ సింగ్ స్వాతంత్ర్య సమరంలో సైమన్ గో బ్యాక్ అంటూ ఉద్యమాన్ని నడిపారని అన్నారు. తెలుగు భాషాపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురజాడ స్వగృహంలో జరిగిన భగత్ సింగ్ జయంతి కార్యక్రమంలో ముందుగా భగత్ సింగ్ చిత్ర పటానికి మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు రెడ్డి శంకరరావు చక్కటి సందేశాన్ని ఇచ్చారు .బ్రిటీష్ వారిని భగత్ సింగ్ ఎదిరించిన తీరును, తన ప్రాణాన్ని పణంగా పెట్టి భారతీయులలో ఏ విధంగా చైతన్యాన్ని తీసుకువచ్చారో వివరించారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ నేపథ్యంలో రెడ్డి శంకర్‌రావును తెలుగు భాషా పరిరక్షణ సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు కాగుపాటి నారాయణమూర్తి, గురజాడ కుటుంబీకులు ఇందిర, వెంకటేశ్వర ప్రసాద్ దంపతులు, మేమున్నాం సంస్థ సభ్యులు కంది సత్యన్నారాయణమూర్తి, డోకి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పు భాగవతం కళాకారుడు శంకర్రావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - బొబ్బిలి : తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ వారు ఆదివారం లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలుగు సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలంగాణ జాతీయ పురస్కార ప్రధానో ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బొబ్బిలి మండలం కోమటి పల్లి గ్రామానికి చెందిన తూర్పు భాగవతం కళాకారులు బొంతలకోటి శంకర రావును ప్రముఖ సినీ హాస్య నటులు డాక్టర్ బాబు మోహన్ జాతీయ పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నవలా రచయిత్రి డాక్టర్ సురేపల్లి విజయ, డాక్టర్ మాచవరం గౌరి శంకర్ తదితరులు పాల్గొని బొంతలకోటిని జాతీయ పురస్కారంతో ఘనంగా సన్మానించారు.

గ్రంథాలయానికి రూ.23 వేల సామాగ్రి వితరణ
శ్రీశ్రీశ్రీ సీతారామ యువజన సేవాసంఘం ఉదారత
అభివృద్ధి దిశగా వేపాడ శాఖ గ్రంథాలయం



విశాలాంధ్ర - వేపాడ : గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకుల ప్రోత్సాహానికి గ్రామీణ ప్రాంతాల్లోనూ దాతృత్వం వెలుగులు విరజిమ్ముతోంది. ఈ క్రమంలో వల్లంపూడి గ్రామానికి చెందిన శ్రీశ్రీశ్రీ సీతారామ యువజన సేవాసంఘం, ఆదర్శంగా నిలిచింది. మండల కేంద్రమైన వేపాడ మండల శాఖా గ్రంథాలయానికి శ్రీశ్రీ సీతారామ యువజన సేవా సంఘం సంస్థ ప్రతినిధులు రూ.23 వేలు విలువ గల రెండు కంప్యూటర్ టేబుల్స్, మూడు బుక్ రాక్స్, అలాగే గ్రూప్-1,గ్రూప్-2 పుస్తకాలతో పాటు వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను అందించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయాధికారి ఎం.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గ్రంథాలయానికి పూర్వం శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్, బెంగుళూరు వారు రెండు కంప్యూటర్లు, ఒక ఆండ్రాయిడ్ టీవీ, స్మార్ట్ మొబైల్ అందించి డిజిటల్ లిటరసీకి దోహదం చేశారన్నారు. అలాగే కంప్యూటర్ టేబుల్స్ అవసరం ఉన్నట్లు తెలియజేయగానే వల్లంపూడి గ్రామానికి చెందిన శ్రీ సీతారామ యువజన సేవాసంఘం వెంటనే ముందుకు వచ్చి ఈ సాయం అందించడం ప్రశంసనీయం" అన్నారు. అలాగే సంస్థ ప్రతినిధులుమాట్లాడుతూ "గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు. ఇక్కడ లభించే పుస్తకాలు, వనరులను విస్తృతంగా వినియోగించుకుని యువత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని" పిలుపునిచ్చారు.గ్రంథాలయాల సహాయంతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోనూ గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో సంఘ సభ్యుల చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, పాఠకులు పాల్గొన్నారు.

రైతు కూలీల కష్టానికి ప్రతీక.... పొలాల గట్టుపై భోజనం

విశాలాంధ్ర - వేపాడ : దేశానికి వెన్నుముక రైతు, ఆ రైతు వెన్నుపూసలుగా కష్టపడేవారు వ్యవసాయ కూలీలు.పచ్చని వరి పొలాల్లో తెల్లవారుజామునే వంగి పనిచేసే ఈ మహిళా కూలీల దినచర్య కష్టసాధ్యం. ఉదయాన్నే పనిముట్లు పట్టుకుని పొలాల మధ్య అడుగుపెట్టే వీరి నడకలో గమ్యం ఒకటేపంటను పచ్చగా నిలిపి రైతు కలను సాకారం చేయడం.ఎండ తాపం, వాన తడి అనే తేడా లేకుండా గంటల కొద్దీ వంగి కలుపు తీయడం, పంటను శుభ్రం చేయడం వీరి రోజువారీ దినచర్యలో కర్మ. చెమటతో తడిసిన దుస్తులు,మట్టితో నిండిన పాదాలు, అలసటతో వంగిన నడుమువీటిలోని ప్రతి రేఖ కూడా వారి శ్రమ కథను చెబుతుంది. మధ్యాహ్నానికి ఆకలి దాపురించగానే పొలం గట్టుపైనే భోజన విరామం. సాదాసీదా అన్నం, పప్పు, పచ్చడి మాత్రమే ఉన్నా, ఆ తినుబండారంలో చెమట రుచి, శ్రమ తీపి కలసి అపూర్వమైన ఆనందాన్ని పంచుతుంది. తక్కువ వేతనం, అస్థిరమైన ఉపాధి, అప్పుల బారం ఈ కష్టజీవుల జీవితానికి ఇవే అనుబంధాలు. అయినా కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం, పంట పండించే రైతు కోసం వీరు వెనకాడరు. పచ్చని పొలాలు సస్యశ్యామలంగా నిలవడానికి వీరి శ్రమే అసలు మూలం.ఈ కూలి మహిళల జీవిత గాథ మనకు ఒక ముఖ్యమైన పాఠం చెబుతోంది.కష్టమే అన్నం, శ్రమకే గౌరవం చెమట చుక్కలతో పెరుగుతున్న పంటకు సరైన విలువ లభిస్తేనే రైతు, కూలి ఇద్దరి జీవితాల్లో వెలుగు పూస్తుంది.ఈ కష్టజీవుల శ్రమకు తగిన గౌరవం, సరైన వేతనం అందే రోజు రాగానే భూమి నిజమైన పండుగను చూడగలదు.

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కిటకిటలాడుతోన్న అమ్మవారి ఆలయాలు



విశాలాంధ్ర - విజయనగరం ఫోర్ట్ : నవరాత్రి వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు అమ్మవారిని వివిధ అవతారాల్లో దర్శించుకొని ఆశీర్వాదాలు పొందుతున్నారు. ఆలయ ప్రాంగణాలు పూలతో, లైట్లతో అలంకరించబడి ఉత్సవ వాతావరణంలో కళకళలాడుతున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, చండి హెూమాలు, కుమారి పూజలు నిర్వహించబడుతున్నాయి. విశేషంగా మల్లోరి, లలిత, మహానవమి సందర్భంగా ఆలయాల్లో గోల్డెన్ రథోత్సవం, సింహ వాహన సవారీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగు తున్నాయి. సాంప్రదాయ వాద్యాలు, నినాదాలు, భజనలతో భక్తి క్షేత్రాలు మారుమ్రోగుతున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పిస్తున్నారు. చిన్నారులు అమ్మవారి వేషధారణలో పాల్గొని కళాత్మకంగా తమ భక్తిని వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా రైల్వే స్టేషన్ ఏరియాలో దుర్గ అన్నపూర్ణాదేవి పూజ సేవా కమిటీ ఆధ్వర్యంలో 2016 నుంచి ఇప్పటివరకు అమ్మవారి ఉత్సవాలు జరుపుతున్నామని కమిటీ అధ్యక్షుడు రవిబాబు అన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం మండపంలో గాయత్రి దశ మహాకాళి దేవి దుర్గమ్మ శివయ్య భక్తులకు దర్శనమిస్తున్నారని అన్నారు. అలాగే అన్న సమరాధన అక్టోబర్ 12వ తేదీన జరుగుతుందని భక్తుడు యావత్ మంది వచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నారు.

పైడితల్లి అమ్మవారి పండగ చాటింపు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్యదైవం శ్రీపైడితల్లి అమ్మవారి తొలేళ్ళ ఉత్సవం అక్టోబర్ 6న, సిరిమాను ఉత్సత్సవం అక్టోబర్ 7న జరుగుతుందని ప్రజలందరికి తెలియజేసేందుకు ఆదివారం సాయంత్రం చదురుగుడివద్ద తలయారి రామవరపు పైడిరాజు బృందం దప్పు వాయిద్యాలునడుమ చాటింపు చేసారు. అంతకు ముందు చదురుగుడిలో గల వేపచెట్టువద్దగల అమ్మవారిప్రతిమలను పైడిమాంబ వద్ద ఉంచి ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు ,అర్చకులు పూజలుచేసిన అనంతరం ఆలయంలో డప్పునాదాలమధ్య ముమ్మారు పండగ చాటింపు చేసారు. ఆలయం ముంగిట నగరంలో చాటింపు చేసారు. అమ్మవారి సిరిమాను, తొలేళ్ళు ఉత్సవాలు, సిరిమాను ఉత్సవాలు కువిచ్చేసి అమ్మవారిని దర్శించుకోవాలని పట్టణంలో పలు ప్రాంతాలలో చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ.కె.శిరీష, సూపరింటెండ్ వై.రమణి ఆలయపూజారి బంటుపల్లి వెంకటరావు,అర్చకులు ఏడిద వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో బీసీ స్టడీసర్కిల్ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మట్టిలో మాణిక్యాలను వెలికితీసి సానబెట్టి, వారిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దింది ప్రభుత్వ ఆధ్వర్యంలోని గురజాడ అప్పారావు బీసీ స్టడీసర్కిల్. ప్రభుత్వం అందించిన శిక్షణను సద్వినియోగం చేసుకొని, తమలోని ప్రతిభకు పదును పెట్టి, డీఎస్సీ లో స్టడీ సర్కిల్ విద్యార్థులు 19 మంది అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. వీరంతా ఇటీవల రాష్ట్ర రాజధానిలో ఉపాధ్యాయ నియామక పత్రాలను అందుకొని, బీసీ స్టడీసర్కిల్ కు, బీసీ సంక్షేమ శాఖకు మంచి పేరు తెచ్చారు. గురజాడ అప్పారావు బీసీ స్టడీసర్కిల్ ద్వారా జిల్లాలో మొత్తం 228 మంది అభ్యర్థులకు స్థానిక కస్పా హైస్కూల్ ప్రాంగణంలో ప్రభుత్వం డీఎస్సీ శిక్షణ ఏర్పాటు చేసింది. వీరికి ఉచితంగా 60 రోజులపాటు శిక్షణ ఇవ్వడమే కాకుండా, స్టైఫండ్, స్టడీ మెటీరియల్ కొనుగోలు చేయడానికి కూడా నగదు అందించి ప్రోత్సహించింది. దీనిని సద్వినియోగం చేసుకున్న 19 మంది అభ్యర్థులు మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వీరిలో కొందరు తమ ప్రాథమిక విద్యను బీసీ హాస్టళ్లలో ఉండి పూర్తి చేయడం విశేషం. వేల రూపాయలు ఖర్చు పెట్టి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకునే స్తోమత లేని పేద విద్యార్థులకు ప్రభుత్వమే బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇప్పించగా, దానికి సద్వినియోగం చేసుకొని వీరంతా ఉపాధ్యాయులుగా స్థిరపడ్డారు.ఎంపికైన అభ్యర్థులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ తమ కార్యాలయానికి పిలిచి అభినందించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు నియామకం హర్షణీయం

విశాలాంధ్ర - వేపాడ : రాష్ట్రంలో 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వటమే ఒక చరిత్రయి తే.ఇంత తక్కువ సమయంలో ప్రక్రియ పూర్తి చేసి, నియామక పత్రాలు ఇవ్వటం మరో చరిత్రని ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ లకు మాత్రమే సాధ్యమని శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "చంద్రబాబు చెప్పాడంటే, చేస్తాడంతే. మెగా డీఎస్సీతో ఇది మరోసారి రుజువైందని, 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు రిక్రూట్ చేయటం అంటే మాటలు కాదని ఇది చంద్రబాబు వల్లే సాధ్యమని తెలిపారు. కూటమి ప్రభుత్వం తొలి హామీ 16వేల కుటుంబాలలో వెలుగులు నింపిందన్నారు.150 రోజుల్లోనే భర్తీ ప్రక్రియను పూర్తి చేసి నియామక పత్రాలు కూడా అందజేయడం ఒక రికార్డు.అని పురుషులతో సమానంగా దాదాపు 50 శాతం మంది స్త్రీలు ఎంపి కయ్యారు. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ జీఎస్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆదిబాబు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి జుత్తాడ రామ సత్యం, సీనియర్ నాయకులు డోకుల అచ్చెం నాయుడు, సర్పంచులు గనివాడ సన్యాసి నాయదు, కొట్యాడ జగదీశ్, మహేష్, శివ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యంలో మొదటి ప్రబంధం కుమారసంభవం : గార రంగనాథం

విశాలాంధ్ర - రాజాం : తెలుగు సాహిత్యంలో సంపూర్ణ ప్రబంధ లక్షణాలు కలిగిన మొదటి ప్రబంధం కుమారసంభవం అని ప్రముఖ సాహిత్య విమర్శకుడు గార రంగనాథం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వేద గాయత్రి జూనియర్ కళాశాలలో జరిగిన రాజాం రచయితల వేదిక 128వ సమావేశంలో ఆయన "వన్నె వాడని నన్నెచోడుడు" అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. రంగనాథం మాట్లాడుతూ "సతీదేవి జననం, వినాయకుడి పుట్టుక, దక్షయజ్ఞధ్వంసం, పార్వతి తపస్సు, కుమారస్వామి జననం, తారకాసుర వధ" వంటి అంశాలు కుమార సంభవం ప్రబంధంలో ఉన్నాయని వివరించారు. మొత్తం 2010 గద్యపద్యాలతో 12 ఆశ్వాసాలు కలిగిన ఈ ప్రబంధాన్ని నన్నెచోడుడు రచించారని తెలిపారు."విస్తారమైన వర్ణనలు, అలంకారాలు, భావాలు నిండిన ఈ కావ్యం ప్రతిభావంతమైన ప్రబంధం. శైవమతానికి చెందిన కథలను మొదటిసారిగా ప్రబంధరూపంలో ప్రతిపాదించి నందున నన్నెచోడుడిని శివకవియుగంలోని తొలి కవిగా పేర్కొంటారు" అని ఆయన అన్నారు. నన్నె చోడుడు టెంకణాదిత్యుడు, కవిరాజశిఖామణి అనే బిరుదులు పొందిన రాజకవిగా ప్రసిద్ధి చెందారని, తెలుగు సాహిత్య చరిత్రలో ఆయనకున్న స్థానాన్ని రంగనాథం ప్రత్యేకంగా చర్చించారు. కార్య క్రమం అనంతరం వేదిక సభ్యులు రంగ నాథాన్ని ఘనంగా సన్మానించారు. సమా వేశానికి రచయిత నేతేటి గణేశ్వరరావు అధ్యక్షత వహించగా, ఒమ్మి రమణ మూర్తి, రౌతు గణపతి రావు నాయుడు, పిల్లా తిరుపతి రావు, నేతేటి విజయశైలజ, తురంగి విశ్వనాథం, పొట్నూరు కోటిబాబు, పళ్ళ నారాయణ రావు, మూడడ్ల శ్రీనివాస రావు, అంబల్ల రామమూర్తి, పడాల కవీశ్వర రావు, కుదుమ తిరుమలరావు, పారుపల్లి కిరణ్ కుమార్, అమనాన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ గవర్నర్ అధికారిక పర్యటన - సేవా కార్యక్రమాలతో రోటరీ ప్రతిభ

విశాలాంధ్ర - రాజాం : రోటరీ గవర్నర్ వై. కళ్యాణ్ చక్రవర్తి అధికారిక పర్యటన ఆదివారం కల్కి అధినేత కొత్త మధు నివాసంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రోటరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యాచరణపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో భాగంగా రాజాం ఐటీఐలో కృషి చేసి విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులను గవర్నర్ సన్మానించారు. విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు. అలాగే వివిధ పాఠశాలల్లో నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటిషన్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు. కొత్తగా రోటరీలో చేరిన సభ్యులకు పిన్స్ వేసి అధికారిక సభ్యత్వం కల్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, "రోటరీ అనేది సేవకు పర్యాయ పదం. సమాజ సేవకు కు ప్రతి రోటేరియన్ శక్తివంచన లేకుండా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

సేవా కార్యక్రమాలు : శ్రీ విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో ఐ క్యాంప్ నిర్వహించడం ద్వారా వందలాది మందికి లబ్ధి కలిగింది.శ్రీ విద్యానికేతన్, సృజనా విద్యాలయం, ప్రభుత్వ హైస్కూల్‌లలో ఇంట్రాక్ట్ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో సేవా భావన పెంపొందించే దిశగా అడుగులు వేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తితో పాటు అసిస్టెంట్ గవర్నర్ రంగారావు, క్లబ్ ప్రెసిడెంట్ గట్టి పాపారావు, సెక్రటరీ సప్పటి వసంతరావు, కొత్త మధుసూదన్ రావు, రాథోడ్, మక్కా అప్పలనాయుడు, కొల్లా కృష్ణారావు, ఆకిరి రామారావు, అచ్యుత్ జై దేవ్, శ్రీనివాసరావు, అల్లాడ జనార్దన్ రావు, మోహన్ రావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కొత్త సభ్యులుగా శాసన సత్యనారాయణతో పాటు మరికొందరు ఈ సందర్భంలో రోటరీ కుటుంబంలో చేరారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు స్థానికులు రోటరీ బృందాన్ని అభినందించారు.

చామలాపల్లి మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని చామలాపల్లి శివారు వెంకయ్య పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కసరాజు అచ్చిబాబు (60) అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈయన 2009 నుంచి 2014 వరకు ఎస్టి రిజర్వేషన్లలో భాగంగా చామలాపల్లి గ్రామానికి సర్పంచ్ గా పనిచేశారు. ఈయనకు గత ఆరు సంవత్సరములుగా కిడ్నీ సమస్యతో అనారోగ్యం బారిన పడి ఆదివారం మృతి చెందారు. ఈయనకు భార్య ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు.

సైక్లింగ్ వలన ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర - డెంకాడ : సైక్లింగ్ వలన ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని ఐదో బెటాలియన్ అదనపు కమాండెంట్ సి.రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చింతలవలస ఐదో బెటాలియన్ కమాండెంట్ సిహెచ్‌విఎస్ పద్మనాభ రాజు ఉత్తరాలు మేరకు ఫిట్ ఇండియా ప్రత్యేక కార్య క్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్ అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా అధికారులతో పాటు సైక్లింగ్ కార్యక్రమం రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సైకిల్ వాడటం వలన శరీరానికి తగిన వ్యాయామం లభించి, ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. మన పెద్దలు సైకిల్ ప్రయాణం ఎక్కువ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు.ఫిట్ ఇండియా ఉద్యమం ద్వారా ప్రజల్లో ఆరోగ్య స్ఫూర్తి పెంపొందించడం, యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు డివి రమణమూర్తి, ఎం.గోపాలకృష్ణ, ఆర్ఐ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్మార్ట్ పోలీసింగుతో ప్రజలకు మెరుగైన సేవలందించాలి

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, పోలీసు స్టేషను పరిసరాలను పరిశీలించారు. అనంతరం, పోలీసు స్టేషనులో పని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. పోలీసు సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులపట్ల సామరస్యంగాను, నేరస్థులు పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. 2వ పట్టణ పోలీసు స్టేషను పరిసరాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని, భవిష్యత్తులో ఐ.ఎస్.ఓ. సర్టిఫికేటు లభించే అవకాశం, అర్హత ఉన్నందున, మరింత సుందరంగా తీర్చిదిద్దాలని, స్టేషను పరిసరాలను, ప్రాంగణంను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 2వ పట్టణ సిఐ ప్రత్యేక శ్రద్ధతో పోలీసు స్టేషను పరిధిలో ఎక్కువగా సిసి కెమెరాలను అమర్చి, వాటిని పోలీసు స్టేషను నుండే పర్యవేక్షించే విధంగా చేసేందుకు కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయడాన్ని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. పోలీసు సిబ్బందికి నిరంతం అండగా ఉంటూ, వారి పని తీరును మెరుగు పర్చడంలో మంచి నాయకత్వాన్ని అందిస్తు న్నారని 2వ పట్టణ సిఐ టి శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించి నేరాలకు పాల్పడే వారిని, గంజాయి, మహిళలు పట్ల దాడులకు పాల్పడే వారిని, బాలలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను 2వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, సిరిమాను దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం, పోలీసు సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేసి, సిబ్బంది, అధికారులతో జిల్లా ఎస్పీ అల్పాహారం చేసి, పోలీసు సిబ్బందిలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి, వారికి అండగా ఉంటామన్న భరోసాను కల్పించారు.జిల్లా ఎస్పీ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎస్ఐలు కృష్ణమూర్తి, చంద్ర, కనకరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందాలి

ఎస్సైలు లక్ష్మీ ప్రసన్నకుమార్ ,లక్ష్మీనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) సంయుక్తంగా భగత్ సింగ్, మహాత్మా గాంధీ జయంతుల సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఎమ్మార్ గ్రౌండ్ నందు జరిగింది . దీని ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వన్ టౌన్ ఎస్ఐలు లక్ష్మీ ప్రసన్నకుమార్, లక్ష్మీ నాయుడు విచ్చేశారు ప్రారంభ సూచికగా భగత్ సింగ్ ,గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పరుగుల ప్రపంచంలో విద్యార్థులలో , యువతలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీసే విధంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వాలీబాల్ టోర్నమెంట్ అభినందనీయమని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన షాహిద్ భగత్ సింగ్ దేశ ప్రజలందరినీ ఏకం చేసి స్వాతంత్ర పోరాటం నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ యువతకు ఎంతో. ఆదర్శప్రాయం అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు డి రాము, సిహెచ్ వెంకటేషులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎంపిక చేయబడిన టీం లతో ఈ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించామని, ప్రతి సంవత్సరం భగత్ సింగ్ గాంధీజీ జయంతులు సందర్భంగా విద్యార్థులలో , యువతలో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ,దానిలో బాగానే ఈ సంవత్సరం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్కు విశేష స్పందన లభించిందని తెలిపారు. నేటి యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని 23 ఏళ్లకే దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అప్పగించిన భగత్ సింగ్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో కనీసం పాల్గొనని ఎవరెవరో నేడు ఆ పోరాటానికి వారసులమని చెప్పుకుంటున్నారని నిజమైన వారసులు తమ ప్రాణాలను అర్పించిన షహీద్ భగత్ సింగ్ లాంటివారని తెలిపారు. నేటి యువత ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. నేడు భగత్ సింగ్ 118 వ జయంతి నీ కనీసం జాతీయస్థాయి పండుగగా జరిపే స్థితిలో కూడా కేంద్రం లేదంటే స్వాతంత్ర పోరాట యోధులకు ఎటువంటి ప్రాధాన్యత ఇస్తున్నారో అర్థమవుతుందని తెలిపారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సిహెచ్ హరీష్ మాట్లాడుతూ జిల్లాలో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని దాని నుంచి వారిని డైవర్ట్ చేసే విధంగా గత సంవత్సరం భగత్ సింగ్ స్టూడెంట్ ఫెస్ట్ నిర్వహించామని, అదేవిధంగా ఈ సంవత్సరం యువతలో విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని వెలికి తీయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ జిల్లా స్థాయి టోర్నమెంట్ కి సహకరించిన మహారాజా కళాశాల(గ్రౌండ్) యాజమాన్యానికి, మీడియా ప్రతినిధులకు మా ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసిన పోలీస్ వారికి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి .చిన బాబు , జె .రవి కుమార్ , ఎం .వెంకీ , జిల్లా సహాయ కార్యదర్శులు పి .రమేష్ , ఎస్ సోమేశ్ , ఈ .వంశీ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం వైఫల్యాలను గ్రామ గ్రామానికి తీసుకొని వెళ్తాం

మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గజపతినగరం: కూటమి ప్రభుత్వం వైఫల్యాలను గ్రామ గ్రామానికి నియోజక వర్గంలో ప్రజల్లోకి తీసుకొని వెళ్తామని గజపతినగరం మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాటా ్లడుతూ జగన్ ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో కమిటీ వేసి గుర్తింపు కార్డులు అందజేస్తామని అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతామని తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలకు చేస్తున్న మోసాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు గ్రామ గ్రామాన వివరిస్తామని అన్నారు. అనంతరం డిజిటల్ బుక్ ఆవిష్కరణ చేపట్టారు. కూటమి ప్రభుత్వం లో అన్యాయానికి గురవుతున్న ఎవరైనా డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తవుడు, రౌతు రాజేశ్వరి, ఎంపీపీలు గేదెల సింహాద్రి నాయుడు, వర్రి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, పార్టీ నాయకులు మండల సురేష్, బెల్లాన త్రినాధ రావు, గేదెల ఈశ్వరరావు, కే పైడిపు నాయుడు, కరణం ఆదినారాయణ, లెంక స్వామి నాయుడు, శీర రమణ పాల్గొన్నారు.

శ్రీ మహా చండీ దేవిగా కనకదుర్గమ్మ

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం పాత బస్టాండ్ లో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేంచేసిన శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా ఏడవ రోజైన ఆదివారం శ్రీ మహా చండీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. దుర్గా అమ్మవారి సహస్ర పువ్వుల తో మహా చండీ దేవిగా అలంకరణ చేసి, వేకువజాము నుండి శ్రీ సూక్త సహిత సహస్ర కుంకుమార్చన, పంచామృత అభిషేకములు, హెూమం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు శివకుమార్ శర్మ తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మోటార్ వర్కర్స్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు. మండలంలో దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం, వెంకన్నపాలెం తదితర గ్రామాల్లో దుర్గా శరన్నవరాత్రుల్లో నిత్యం శ్రీ సూక్త విధానంలో భవాని భక్తులచే సామూహిక కుంకుమ పూజలు, నిత్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు తెలిపారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పట్టణంలోని బాపూజీ సేవా సంఘం ఆధ్వర్యంలో నవయుగ కవి గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎం.పి.పి నానిగిరి రమణాజీ మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష, మతతత్వం, మహిళల హక్కుల అణిచివేత, శ్రమదోపిడి తదితర దురాగతాలపై తన కవిత్వం ద్వారా ధర్మాగ్రహాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అనంతరం జియో రామకృష్ణ మాట్లాడుతూ నేడు తెలుగు జాతి అస్తిత్వం, తెలుగు భాష కనుమరుగైందని అయినప్పటికీ తెలుగువారు స్పందించకపోవడం విచారకరమన్నారు. గుర్రం జాషువా 1895 సెప్టెంబర్ 28న గుంటూరు జిల్లా వినుకొండ గ్రామంలో జన్మించారని, ఆయన జన్మదినం సందర్భంగా ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చిప్పాడ శేషగిరిరావు, మెపాడ చిన్ని కృష్ణ, దొడ్డి సూర్యారావు, బొండా వెంకటరమణ, వసంత వెంకటరమణ,గనివాడ వల్లయ్య, బాలి రామకృష్ణ, బర్ల స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా

నాచు పట్టిన నీటిని తాగుతున్న పోతనాపల్లి గ్రామస్తులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని పోతనాపల్లి గ్రామ ప్రజలు గత ఆరు నెలలుగా నాచు పట్టిన త్రాగునీరు తాగాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామానికి మంచినీరు సరఫరా చేసే మంచినీటి ట్యాంక్ శిధిలావస్థకు చేరుకోవడం వల్ల ఈ సమస్య తలెత్తింది.గ్రామస్తుల తెలిపిన ప్రకారం, ట్యాంక్ పైకి ఎక్కి శుభ్రం చేయడానికి ఏర్పాటు చేసిన మెట్లు పూర్తిగా శిధిలమైపోవడంతో, ఎవ్వరు ట్యాంక్ శుభ్రం చేయలేకపోతున్నారు. ఫలితంగా ట్యాంక్లో నాచు పేరుకుని, పూర్తిగా కలుషిత నీరు గ్రామంలో సరఫరా అవుతోంది. ఈ నీరు తాగడం వల్ల ఇప్పటికే చాలామంది గ్రామస్తులు అనారోగ్యానికి గురయ్యారు. ఈ పరిస్థితిని అనేకసార్లు మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు లేవని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామం మొత్తం ఈ నాచు పట్టిన నీరు తాగి మేమంతా వ్యాధుల బారిన పడుతున్న సంబంధిత అధికారులు గానీ, పాలకవర్గం పట్టించుకోకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

గుండపురెడ్డిపాలెం గ్రామంలో సీసీ కెమెరాలు

విశాలాంధ్ర -మూన పాటిరేగ : కనిమెట్ట పంచాయతీ పరిధిలోని గుండపు రెడ్డిపాలెం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు జలపారి అప్పుడుదొర (శివ) ఔదార్యంతో ఈ కెమెరాలు అమర్చబడ్డాయి. స్థానిక సబ్-ఇన్స్పెక్టర్ గారి ఆదేశాల మేరకు గ్రామంలో క్రైమ్ రేట్ తగ్గించాలనే లక్ష్యంతో ఈ చర్య చేపట్టారు. గుడులు మరియు కళ్లాల వద్ద ఇటీవల తరచూ జరుగుతున్న దొంగతనాలకు అడ్డుకట్ట వేయడంలో సీసీ కెమెరాలు దోహదపడతాయని మండల అధ్యక్షులు జలపారి అప్పుడుదొర ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆదిరెడ్డిపాలెం లో స్వస్త్ నారి, స్వశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర-సబ్బవరం: స్వస్త్ నారి, స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలతో మహిళలకు మరింత ఆరోగ్య రక్షణ కలుగుతుందని మేజర్ పంచాయతీ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఎంపీటీసీ-2 బైలపూడి దేముదుబాబు అన్నారు. మండలంలోని ఆదిరెడ్డి పాలెం గ్రామంలో స్వస్త్ నారి, స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటేశ్వర్ ,ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ,గ్రామ పెద్దలు కోటన అప్పారావు, గ్రామ వార్డ్ సభ్యులు గొర్లి కనకం, పల్లా తాతరావు, కొటాన కోటేశ్వరరావు, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు నీటి సంఘం అధ్యక్షులు కొటాన సన్యాసి రావు సచివాలయం సిబ్బంది,ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.